పేదల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

- మంత్రి కేవీ ఉషశ్రీచరణ్
- 'జగనన్న ఆరోగ్య సురక్ష'కు స్పందన



కంబదూరు మండలం మరిమాకులపల్లిలో వృద్ధుడికి కళ్ల జోడును అందజేస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్



విడపనకల్లు మండలం మాళాపురంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారిణి భ్రమరాంబదేవి

శెట్టూరు/కంబదూరు: పేదల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందులో భాగంగానే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని రాష్ట్ర మంత్రి కేవి ఉషశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం శెట్టూరు మండలంలోని అయ్యగార్లపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రితో పాటు డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య, జెడ్పీటీసీ మంజునాథ, మండల కన్వీనర్ శివన్నయాదవ్, మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు హాజరయ్యారు. గ్రామంలో ఐదుగురు స్పెషలిస్ట్ డాక్టర్లతో హెల్త్ క్యాంపు నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని రెఫర్ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులకు కంటి అద్దాలను, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను, గర్భవతులు బాలింతలకు సంపూర్ణ పోషకాహార కిట్లను మంత్రి పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్ర ప్రజలందరికీ మదర్‌థెరీసాలా సేవ చేస్తున్నారన్నారు. చంద్రబాబు స్కిల్ డెవల్‌మెంట్ పేరిట ప్రజల సొమ్ము రూ.371 కోట్లు తిన్నందుకే జైలుపాలయ్యారన్నారు. సీఎం జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భారతి, వెంకటేశులు, ఈరన్న, గంగాధర, మాజీ ఎంపీపీ రామభీమప్ప, నాయకులు హరినాథ రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, ముత్యాలు, బొమ్మణ్ణి రమేష్, తహసీల్దార్ ఫణికుమార్, ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, డాక్టర్లు వేణుకార్తీకేయ, తరుణసాయి, ఐసీడీఎస్ సీడీపీఓ వనజఅక్కమ్మ, సూపర్ వైజర్ రాధమ్మ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే కంబదూరు మండలంలోని మరిమాకులపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగనన్న ప్రవేశపెట్టారన్నారు. అనంతరం దృష్టి లోపం ఉన్నావారికి ఉచితంగా కంటి అద్దాలు, హెల్త్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, సర్పంచ్ బాబుజీ ,ఎంపీడీఓ సుధాకర్ రాజు, డాక్టర్లు ఆసియా, ప్రవీణ్ కుమార్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను పరిశీలించిన డీఎంహెచ్‌ఓ

విడపనకల్లు: మండలంలోని మాళాపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారిణి భ్రమరాంబదేవి పరిశీలించారు. వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుష్పావతి, జెడ్పీటీసీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సత్యబాబు, వైద్యాధికారులు రాజేంద్ర, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బత్తుల కోదండరామిరెడ్డి, మాజీ సర్పంచు భీంరెడ్డి, బీసీ సెల్ నాయకుడుబ గిరిబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ హేమావతి, తదిరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో నాణ్యమైన వైద్యం

ఉరవకొండ/వజ్రకరూరు/కూడేరు/కళ్యాణదుర్గం రూరల్/రాయదుర్గం రూరల్/బొమ్మనహాళ్/గుమ్మఘట్ట: జగనన్న సురక్షతోనే పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు అన్నారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని సచివాలయం-4 పరిధిలోని తొగటవీరక్షత్రియ కల్యాణ మండపంలో జగనన్న సురక్ష హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వకర్త ఓబన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, ఎంఎల్ఓ ముందాసు ఓబుళేసు, వేమన్న, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి పాల్గొన్నారు. వజ్రకరూరు మండలంలోని గంజికుంటలో నిర్వహించిన వైద్య శిబిరంలో సర్పంచు జయేంద్రరెడ్డి, ఎంపీడీఓ విజయలలిత, వైద్యులు గ ంగాధర్, పద్మ, సర్దార్‌వలి, ఎంఈఓ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. కూడేరు మండలంలోని కమ్మూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్పంచ్‌లు చిన్న రంగారెడ్డి, రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు దేవ, ఎంపీపీ నారాయణరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి, వైద్యులు సరిత,లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురళి, వైద్య, సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణదుర్గం మండలంలోని దురుదకుంటలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంపీడీఓ సాలమాన్, సీడీపీఓ విజయ్ కుమారి, ఎంపీటీసీ రవి,అధికార ప్రతినిధి వన్నూరస్వామి, వైద్యులు విజయేంద్ర, ప్రత్యుష,పవన్, రిహ తదితరులు పాల్గొన్నారు. రాయదుర్గం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో సర్పంచ్ గంగమ్మ, ఎంపీడీఓ కొండయ్య, ఈఓపీఆర్డీ రంగనాయకులు, ఎంఈఓ వెంకటరమేష్ , వైద్యులు మాధవ్ కుమార్, ఓంకారయ్య, ఉదయ్ చంద్ర, మనోజ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప , వైఎస్సార్‌సీపీ నాయకుడు ముక్కణ్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. బొమ్మనహాళ్ మండలంలోని గోనేహాళ్ గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంపీడీఓ షకీలాబేగం, వైద్యాధికారులు కుమారరాజా, గీతాభార్గవి, పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే గుమ్మఘట్ట మండలంలోని రంగచేడు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీటీసీ మారెక్క పాల్గొన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కూడేరు: మండలంలోని కొర్రకోడులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారని ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్ శుక్రవారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విడపనకల్లు: మండలంలోని మాళాపురం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ అధికారులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. దోమల వలన మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి జ్వరాలు వస్తాయని, ప్రజలు దోమల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆరేళ్ళ చిన్నారికి డెంగీ జ్వరం వచ్చినట్లు అధికారులు నిర్ధారించడంతో.. గ్రామస్తులను వైద్యులు అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సత్యబాబు, మలేరియా ఆఫీసర్ కోదండరామిరెడ్డి, సర్పంచు రాజన్నస్వామి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ తిమ్మప్ప

వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లు ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం మ ధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ స ందర్భంగా విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా అమలు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డిపో అభివృద్ధికి పాటుపడండి



డ్రైవర్‌కు ప్రశంసా పత్రం అందిస్తున్న డీఎం

ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ డిపో అభివృద్ధికి ఉద్యోగులు, కార్మికులు కృషి చేయాలని డీఎం బాలాజీ దయాళ్ పిలుపునిచ్చారు. శుక్రవారం డిపో ప్రాంగణంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటుచేశారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్ల, గ్యారేజీ మెకానిక్‌లను సత్కరించి ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందించారు. డీఎం మాట్లాడుతూ డిపో పరిధిలో ఉత్తమ కండెక్టర్‌గా కృష్ణ, మీనాక్షమ్మ, ఉత్తమ డ్రైవర్లుగా మల్లికార్జున, అంబకుమార్, అసిస్టెంట్ మెకానిక్‌గా గౌస్‌మోద్దీన్, లీడింగ్ హ్యాండ్ దేవప్ప, మెకానిక్ ఈవీఆర్ రెడ్డి, ఏడీసీ వలికి అవార్డులు అందజేశామన్నారు. కార్యక్రమంలో గ్యారేజీ సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణతో తల్లీబిడ్డ క్షేమం



గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో తల్లీ బిడ్డ క్షేమంగా ఉంటారని సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న అన్నారు. స్థానిక పార్వతి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల హాజరు, బాలింతలు, గర్భిణులకు అందుతున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లపై ఆరా తీశారు. అలాగే లబ్ధిదారులకు ప్రతి నెలా మొదటి, మూడో శుక్రవారం టీహెచ్ఆర్ (టేక్ హోం రేషన్) అందజేస్తామన్నారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



ఎస్ఐని సన్మానిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ, సిబ్బంది

కంబదూరు: విధులను అంకిత భావంతో నిర్వహిస్తే ప్రజల మన్ననలు పొందవచ్చని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. కంబదూరు ఎస్ఐగా పనిచేస్తు పెనుగొండకు బదిలీ అయిన ఎస్ఐ రాజేష్‌కు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐలు సుధాకర్, యువరాజ్, కృష్ణ మూర్తి, తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రిపేరీపై శిక్షణ

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు సెల్‌ఫోన్ రిపేరీపై నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ డాక్టర్ వైవీ మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. శిక్షణ 30 రోజుల పాటు ఉంటుందని, 18-40 ఏళ్ల మధ్య ఉన్న పురుషులు, స్త్రీలు అర్హులన్నారు. 7వ తరగతి పాస్/ఫెయిల్ ఆ పైన విద్యార్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పురుషులు రూ.2,000, స్త్రీలు రూ.1000 చొప్పున ఫీజు చెల్లించాలన్నారు. శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజన వసతి కల్పించామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు టూల్ కిట్ ఉచితంగా అందజేస్తామన్నారు. వివరాలకు దొడగట్ట రోడ్డు వద్ద ఉన్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ లేదా 9440433919, 9959422884, 7780752418 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఫర్టిలైజర్ షాపు తనిఖీ



ఎరువుల దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏఓ పెన్నయ్య

విడపనకల్లు: మండలంలోని పాల్తూరులో ఏఓ పెన్నయ్య కిసాన్ అగ్రి క్లినిక్ షాపును శుక్రవారం తనిఖీ చేశారు. ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఎరువుల విక్రయానికి సంబంధించి సరైన బిల్లులు లేక పోవడంతో రూ.3.80 లక్షల విలువ చేసే ఎరువులను తాత్కాలికంగా నిలిపివేయాలని డీలర్‌కు ఆదేశించారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి

కళ్యాణదుర్గం: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బంగారు మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు నియామక పత్రాన్ని అందించినట్లు మల్లారెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

కంబదూరు: గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి..రాష్ట్రంలో జనరంజక పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాంపురం, నూతిమడుగు పంచాయతీల్లో మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటించి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంపై చర్చించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కులమత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ఆదుకున్నారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పాలన ఎలా ఉందో..ప్రస్తుతం జగనన్న పాలన ఎలా ఉందన్న విషయం ప్రజలకు బాగా అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేయడంతో పాటు జగనన్నను సీఎం చేసుకోవడానికి కష్టపడి పని చేద్దామన్నారు. అనంతరం వైసీపల్లి గ్రామ కన్వీనర్‌గా నాగేంద్ర,బూత్ కన్వీనర్లుగా తిమ్మరాయుడు,నాగరాజు, రాంపురం బూత్ కన్వీనర్‌గా మారెన్నను నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీ భీమేష్, సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్‌లు చెన్నయ్య, రాజగోపాల్, ఉప సర్పంచ్ నాగేంద్ర, ఎంపీటీసీ మారెన్న, నాయకులు ముకుంద, వెంకటేశులు, క్రాంతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరానికి స్పందన



ఐదుకల్లు గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

శెట్టూరు: మండలంలోని ఐదుకల్లు గ్రామంలో పశువైద్యాధికారులు ఉచిత పశువైద్య శిబిరం చేర్పాటు చేశారు. గ్రామాల్లో పశువులకు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందుజాగ్రత్తగా టీకాలు వేశారు. డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 56 పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు, 26 పశువులకు ఖనిజ లవణ, మిశ్రమదాణా పంపణీ చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విరుపాక్షి, ఏడీ నాగలింగేశ్వర రెడ్డి, డాక్టర్లు సాయి సుమంత్, వినోద్, ప్రసాద్, వైశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు అరికడదాం

కుందుర్పి: బాల్యవాహాలను పూర్తిగా అరికడదామని ఆర్డీటీ బాల్య వివాహాల నిరోధక కమిటీ జిల్లా కోఆర్డినేటర్ ఆదినారాయణ ఐసీఎఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి అధ్యక్షతన బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడంవల్ల బాలికల జీవితాలు బుగ్గి పాలవుతాయన్నారు. తల్లిదండ్రులు బాలికలను బాగా చదివించాలన్నారు. సర్పంచ్ మారుతేశ్వరి, ఎంపీటీసీ గంగమ్మ, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం

కుందుర్పి: ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ శుక్రవారం జంబుగుంపల పంచాయతీలోని కెంచంపల్లి, కలిగొలిమి గ్రామాల్లో ఆర్డీటీ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం గ్రామాల్లో రోడ్లను శుభ్రం చేసి పారిశుధ్యం మెరుగుపరిచారు. కార్యక్రమంలో పర్యావరణ సంరక్షణశాఖ కమ్యూనిటీ ఆర్గనైజర్లు రామాంజనేయులు, వెంకటేష్, సర్పంచ్ గంగాధర, మాజీ ఎంపీపీ రవి, మహిళా సంఘ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా విప్ కాపు జన్మదిన వేడుకలు



విప్ కాపు రామచంద్రారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

రాయదుర్గం: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు బళ్లారిలోని మహాదేవతాత మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మఠాధిపతులతో ఆశీర్వాదం పొందారు. అక్కడి నుంచి డి హీరేహాళ్ మీదుగా రాయదుర్గం వస్తుండగా మార్గం మధ్యలో ఊరూరా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణుల మధ్య సతీమణి కాపు భారతి, కుమారుడు కాపు ప్రవీణ్‌రెడ్డి, కోడలు అలేఖ్యరెడ్డితో కలసి విప్‌భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు క్రేన్‌తో గజమాల వేసి విప్‌ను సత్కరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన డీజే మధ్య రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో మహిళలతో కలసి కాపు భారతి, కోడలు అలేఖ్యరెడ్డి నృత్యం చేస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. కాపు ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో యువత చిందేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు విప్ కాపు మిఠాయిలు తినిపించారు. అక్కడే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ఏరియా ఆస్పత్రి వద్దకు చేరుకుని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. పలు అనాథ ఆశ్రమాల్లోనూ అన్నదానం నిర్వహించారు.

ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ట్విట్టర్ ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పలువురు మంత్రులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడారు.. తనపై ఉంచిన ఈ అభిమానాన్ని ఎన్నటికీ మరచిపోలేనన్నారు. సీఎం జగన్ బాటలో నడుస్తూ మరింత మంచి చేసేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘం నాయకులు, పార్టీ కన్వీనర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి జన్మదిన వేడుకలు సైతం ఘనంగా నిర్వహించారు.



ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

ఓటర్ల వివరాలు సేకరించండి

కూడేరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ శేషారెడ్డి బూత్ లెవల్ ఆఫీసర్ల(బీఎల్‌ఓలు)తో సమావేశమయ్యారు ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మరణించిన, బతుకు తెరువు కోసం వలస వెళ్లిన ఓటర్ల వివరాలను సేకరించి నివేదికలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఓటరు జాబితాపై ఫిర్యాదులు రాకూడదన్నారు. ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

సద్వినియోగం చేసుకోండి

కళ్యాణదుర్గం: ఈనెల 17న ఇందిరమ్మ కాలనీలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 23వ వార్డు కౌన్సిలర్ అర్చన సూచించారు. స్థానిక 11వ సచివాలయం పరిధిలో శుక్రవారం ఏఎన్‌ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు, వలంటీర్లతో కలిసి ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా కుటుంబంలో సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీర్ఘ కాలిక జబ్బులు ఉన్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు.

విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం



ఇంటర్ విద్యార్థిని దేవి తల్లికి చెక్కు అందిస్తున్న శాంతప్ప కుటుంబ సభ్యులు

ఉరవకొండ: విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యమని విశ్రాంత ఉపకులపతి శాంతప్ప కుటుంబ సభ్యులు అన్నారు. ఏటాలాగే ఉరవకొండ ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి విశ్రాంత ఉపకులపతి శాంతప్ప జ్ఞాపకార్థం నగదు పురస్కారాలు శుక్రవారం అందించారు. ఇంటర్ బాలికల విభాగంలో అత్యుత్తమ మార్కులు సాధించిన దేవి, బాలుర విభాగంలో తాజుద్దీన్‌కు ప్రిన్సిపాల్ మమత ఆధ్వర్యంలో నగదు బహుమతి అందించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ శాంతప్ప పేరు మీద ఇస్తున్న నగదు బహుమతిని రూ.75 వేల నుంచి రూ. లక్షకు పెంచుతున్నామన్నారు. అలాగే ఈ ఏడాది నుంచి కొత్తగా వృత్తి విద్యా కోర్సుల్లో కూడా అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి రూ.లక్ష నగదు బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీ డబ్బును విద్యార్థులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకుడు ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

బొమ్మనహాళ్: పంట నమోదు చేసుకున్న ప్రతి రైతూ తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సాయికుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 8,333 మంది రైతులు 27,040 ఎకరాలకు పంట నమోదు చేసుకున్నారన్నారు. అందులో 5,550 మంది ఈ-కేవైసీ చేయించుకున్నారని, 2,783 మంది రైతులు ఇంకా ఈ-కై వేసీ చేయించుకోవాలన్నారు. వీరంతా ఈ నెల 10లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని లేదంటే ప్రభుత్వ పథకాల లబ్ధిని కోల్పోతారని ఆయన తెలిపారు.

రైతులకు గ్రామస్థాయిలోనే విత్తన పంపిణీ



బెళుగుప్ప మండలం ఎర్రగుడిలో ప్రజా ప్రతినిధులతో కలసి పప్పుశనగ పంపిణీ చేస్తున్న ఎంపీపీ పెద్దన్న



వజ్రకరూరు మండలం చాబాలలో రైతులకు పప్పుశనగ పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి

బెళుగుప్ప/వజ్రకరూరు: గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీతో ప్రభుత్వం విత్తన పంపిణీ చేస్తోందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న అన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలంలోని ఎర్రగుడి ఆర్‌బీకేలో ఏఓ పృథ్వీసాగర్ ఏర్పాటు చేసిన విత్తన పప్పుశనగ పంపిణీ కార్యక్రమానికి బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మండల అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాస్‌తో కలసి ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తన పప్పుశనగ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ మండలానికి ఇప్పటికే అవసరమైన 3000 క్వింటాళ్ల పైగా పంపిణీకి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ వీఏఏ తులసి, స్థానిక నాయకులు నరిగన్న, అంగడి ఎర్రిస్వామి, శివానంద, వన్నూరస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండలంలోని చాబాల రైతుభరోసా కేంద్రంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, సర్పంచు మల్లెల జగదీష్ రాయితీ పప్పుశనగ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం 40 శాతం రాయితీతో రైతులకు పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేస్తోందన్నారు. ఎకరాకు రెండు బ్యాగుల చొప్పున ఒక్కో రైతుకూ గరిష్టంగా 10 బ్యాగుల వరకూ అందజేస్తామన్నారు. ఒక్కో బ్యాగు రాయితీపోగా రైతు రూ.972 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఓ మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, వైఎస్సార్‌సీపీ నాయకుడు మారెన్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.